
# పెన్ పవర్

నెల్లూరు । తిరుపతి । చిత్తూరు



# ఉపాధి కూలీల ఆకలి కేకలు

## 9 వారాలుగా అందని నగదు




**కావలి : పెన్ పవర్-( ఆర్సి ఇంచార్జ్ ) జూలై 25.**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలు వేతనాల కోసం 9 వారాల నుండి ఎదురుచూస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలను నివారించి పల్లెల్లో స్థానికంగానే ఉన్న ప్రజలకు పనులు కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తుంది. నిబంధన ప్రకారం పనులు చేసిన తర్వాత 15 రోజుల్లో కూలీల ఖాతాలో డబ్బులు జమ చేయాల్సి ఉన్నప్పటికీ 9 వారాలుగా బకాయిలు పేరుకు పోయాయి. దీంతో పేదలు ఇంటి అవసరాలు, పిల్లల చదువులు, పొదుపు సంఘాల్లో వాయిదాల చెల్లింపులు, తదితరాలకు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. కావలి మండల పరిధిలోని 17గ్రామ పంచాయతీల్లో సుమారు 23, 981 మంది కూలీలు ఉన్నారు. అందులో 13 వేలకు పైగా జాబ్ కార్డులు ఉన్నాయి. ప్రస్తుతం 18 వేలు మందికి పైగా రోజు ఉపాధి పనులకు పోతూ పూర్తిగా ఈ ఉపాధి హామీ పనుల ఆధారంగానే కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. ఉపాధి హామీ పథకం కింద పనులు జరుగుతున్న ఆయా గ్రామాల్లో కూలీలకు గత రెండు నెలలకు పైగా వేతనాలు రావాల్సి ఉంది. అంటే 9 వారాలపాటు పనిచేసిన కూలీలకు వేతనాలు అందాల్సి ఉంది. ఏ పూటకు ఆ పూట పనులు చేసుకొని జీవించే నిరుపేదలు ఇన్నేసి వరాల తరబడి వేతనాలు అందకపోవడంతో కూలీలు పస్తులతో గడపాల్సి వస్తుంది. గతంలో వారం మార్చి వారం కూలీలకు వేతనాలు అందుతూ ఉండేవి అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ విధానానికి స్వస్తి పలికి మూడు, నాలుగు, వారాలకు ఒకసారి కూలీలు అందిస్తుంది. అయితే ప్రస్తుతం ఏకంగా 9 వారాలు పాటు వేతనాలకు బ్రేక్ పడడంతో ఈ పరిస్థితుల్లో పనులు చేసిన కూలీలకు వేతనాలు అందకపోవడంతో కూలీలంతా ఆర్థికంగా అవస్థలు పడుతున్నారు. ఈ క్రమంలో నిరాశకు కూలిపోయిన పేదలు ఉపాధి హామీ పనులపై ఆసక్తి చూపలేకపోతున్నారు దీంతో అనేక గ్రామాల్లో కూలీలు పనులను వేరే ఇతర పనులకు పోతూ కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నారు. కావలి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు జరుగుతున్నాయి కూలీ డబ్బులు జమ కాకపోవడంతో నెలవారీగా కట్టాల్సిన పొదుపు కంతులు, కట్టలేక కూలీలు నానా కష్టాలు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చేసిన పనికి కూలి డబ్బులను విడుదల చేసి అకౌంట్ లో జమ చేయాలని పలువురు కూలీలు ఆవేదనతో కోరుకుంటున్నారు.

# ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఎన్.సి.డి సెల్‌ను ఏర్పాటు చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు,పెన్ పవర్ జులై 25:**

చిత్తూరు జిల్లాలోని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఎన్. సి.డి సెల్ ను ఏర్పాటు చేసుకోవడానికి కార్యాచరణ ప్రణాళికలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత వైద్యసిబ్బందిని ఆదేశించారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరం నందు జిల్లావైద్యశాఖ ఆధ్వర్యంలో మరియు చిత్తూరు సిఎంసి వారి ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా అందిస్తున్న వైద్యసేవలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ కంట్రోల్ ప్రోగ్రామ్ అంటువ్యాధి లేని జీవనశైలి,వ్యాధులు దేశ ప్రజారోగ్య వ్యవస్థకు అనారోగ్యం,మరణాలు మరియు ఆర్థిక భారం రెండింటిలోనూ భారీ ముప్పును కలిగిస్తున్నాయని అన్నారు.వయస్సు మరియు ఆర్థికస్థితితో సంబంధం లేకుండా జనాభాలోని అన్ని వర్గాలలో అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు మరియు శారీరక వ్యాయామం లేకపోవడం జీవనశైలి వ్యాధుల పెరుగుదలకు దోహదపడ్డాయి.30 మరియు 70 సంవత్సరాల మధ్య వయస్సు గల ఉత్పాదక వయస్సు గలవారిలో మొత్తం మరణాలలో 52శాతం ఎన్.సి.డి యొక్క ఏదో ఒక కారణం వల్ల సంభవిస్తున్నాయని గణాంకాలు తెలుపు తున్నాయన్నారు. 30 ఏళ్లు పైబడిన జనాభాకు వారి వ్యాధి పరిస్థితులతో సంబంధం లేకుండా నాన్ కమ్యూనికబుల్ వ్యాధుల కోసం స్క్రీనింగ్ మరియు ఎన్.సి.డి లతో గుర్తించబడిన వారందరికీ ఉచిత మందుల సరఫరా చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతూ ఉందని జిల్లాలో అమలలో భాగంగా చిత్తూరు సిఎంసి,అపోలో హాస్పటల్ ఆధ్వర్యంలో త్వరలో సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వాసుపత్రిలోని ఏఎన్ఎం,మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, ఇతర వైద్య సిబ్బందికి ఎన్సీడీలపై అవగాహన కల్పించాలని జిల్లా వైద్య శాఖ అధికారిని ఆదేశించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సిరిక్స్ హెల్త్‌కేర్ పరికరములు కచ్చితంగా పనిచేస్తున్నయా లేదా అని డి.ఎం.హెచ్.ఓ తనిఖీ చేయాలని ఆదేశించారు.సిఎంసి ఆధ్వర్యంలో హెచ్డబ్ల్యుసి,పీహెచ్సీలో టెలి కన్సల్టెంట్స్ ఎలా నిర్వహిస్తున్నారు, జిల్లాలో వైద్య సిబ్బంది కూడా అలాగే శిక్షణ కార్యక్రమాలు డి ఎం హెచ్ ఓ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. డేటా మేనేజ్మెంట్ ను గురించి కూడా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.ఈకార్యక్రమంలో డి.ఎం.హెచ్.ఓ డిటి సుధారాణి,డి సి హెచ్ పద్మాంజలి,సిఎంసి డాక్టర్ ప్రతినిధి శిరీష తదితరులు పాల్గొన్నారు.అనంతరం చిత్తూరు సిఎంసి ఆసుపత్రి టీమ్ పవర్ ప్రజెంటేషన్ కార్యక్రమాన్ని కలెక్టర్ తిలకించారు.

# బంగారు కుటుంబాల అవసరతను గుర్తించే సర్వే పకడ్బందీగా జరగాలి

## పి-4 సర్వేకు సంబంధించి జిల్లాలో 65,451 కుటుంబాలు గుర్తింపు

## అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్




**చిత్తూరు,పెన్ పవర్ జులై 25 :**

పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ప్రభుత్వం చేపట్టిన పి-4 కార్యక్రమం ద్వారా నిర్వహించిన గ్రామసభల వివరాలను తక్షణమే అప్ లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం సాయంత్రం పి-4 కార్యక్రమం గ్రామసభల నిర్వహణ, బంగారు కుటుంబాలు,మార్గదర్శకుల ఎంపిక తదతర అంశాలపై వర్చువల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రతి సచివాలయంలో 10 మంది మార్గదర్శకులను ఎంపిక ప్రక్రియ రేపటినుండి నిర్వహించాలని ఆదేశించారు.ఈ ప్రక్రియ ఈనెల 30 తేదీ లోపల పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు,మున్సిపల్ కమిషనర్లు,ఎమ్మార్వోలు,ఎంపీడీవోలు పై కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని ఆదేశించారు.గ్రామ సభ్యులు నిర్వహించి, డోర్ టు డోర్ వెరిఫై చేసి ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు.జిల్లాలో మొత్తం 65,451 కుటుంబాలను గుర్తించడం జరిగిందని, ప్రస్తుతం 6,515 కుటుంబాలు దత్తత తీసుకోబడ్డాయని తెలిపారు. ప్రవాసాంధ్రులను కూడా భాగస్వామం చేసేందుకు ఏపీ ఎన్నార్టీ సొసైటీ సాయం తీసుకోవాలని చెప్పారు.అలాగే కార్పొరేట్ సంస్థలు దీనికి కలిసి వచ్చేలా చూడటంతో పాటు వారితో సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉన్నదని తెలిపారు. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఆ ప్రాంతానికే చెందిన ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు స్థానిక బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని సూచించారు.ఒకవేళ స్థానికంగా మార్గదర్శులు లేకపోతే అప్పుడు స్థానికేతరులను అనుసంధానంచేయాలనినిర్దేశించారు.నగిరి, పలమనేరు, సోమల, ఎంపీడీవో లతో పలు అంశాలపై ఆరా తీశారు. మున్సిపల్ కమిషనర్లు కూడా బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు. ప్రతిరోజు సాయంత్రం ఐదున్నర గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బంగారు కుటుంబాల మార్గదర్శుల ఎంపికపై సమీక్షించడం జరుగుతుందని తెలిపారు.ఆయా మండలాల ఎమ్మార్వోలు కూడా ఆయా మండలాల విఆర్ఓ లకు పై కార్యక్రమాల అమలపై దిశానిర్దేశాలు జారీచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సిపిఓ, డీఈవో,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# లిక్కర్ స్కామ్ లో లక్ష కోట్ల అవినీతి జరిగిందని, చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పుడు 3500 కోట్లేనని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది

## కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు బాల గురవం బాబు వెల్లడి



**సూళ్లూరుపేట, పెన్ పవర్, జూలై 25**

ప్రస్తుతం రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తున్న లిక్కర్ స్కామ్ లో లక్ష కోట్లు అవినీతి జరిగిందని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రస్తుతం 3500 కోట్లే అవినీతి జరిగిందని చెప్పడం విడ్డూరంగా ఉందని బాల గురవం బాబు ఎద్దేవా చేశారు. సూళ్లూరుపేట ఆర్-బి బంగ్లా నందు జరిగిన మీడియా సమావేశంలో బాల గురవం బాబు మాట్లాడుతూ లిక్కర్ స్కామ్ లో కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించలేక స్కూళ్లను ఎత్తేసే కార్యక్రమాలు చేస్తున్నారని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో ఇసుక దోపిడి, గ్రావిల్ దోపిడి, కొండలు కరిగిచ్చేస్తున్నారని మీరే రాష్ట్ర ప్రజలకు ఎన్నోసార్లు చెప్పారు అని, కానీ ఇప్పుడు మీ నాయకులు ఇసుక దోపిడీ చేయడం లేదా, గ్రావిల్ దోపిడీ చేయడం లేదా, కొండలను కరగదీయడం లేదా, బెదిరించి డబ్బులు తీసుకోవడం లేదా అని వైసిపి వాళ్లకు ఒక న్యాయం, మీకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వంలో జరిగిన మాఫియా కన్నా మీ ఉమ్మడి ప్రభుత్వంలో రెండింతలు ఎక్కువగా జరుగుతుందని ప్రజలు గమనిస్తున్నారని, మీరు ఇచ్చిన వాగ్దానాలు ప్రకారం సంక్షేమ పథకాలు ఇవ్వకుండా ఇచ్చేసామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు.బీజేపీ ప్రభుత్వంలో వాళ్ళ మధ్యనే విభేదాలు రాబోతున్నాయని, భారత ప్రధాని నరేంద్ర మోడీ చేసిన పాపాలు గాని, అమిత్ షా చేసిన పాపాలు గాని తొందరగా బయటపడబోతున్నాయని, ఈసీ ని మీ కంట్రోల్ లో పెట్టుకొని ఈవీఎంల ద్వారా అత్యధిక ఓట్లు వేయించుకొని మీరు గెలిచి కుట్రలు చేస్తున్నారని, వీటన్నిటిని తిప్పుకొట్టే రోజు త్వరలో రాబోతుందని, తొందరలో ప్రజలు ఉద్యమించే రోజు అతి తొందరలో రాబోతుందని, ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి కల్పన, వ్యవసాయం, ఉపాధి హామీ పనులు, ఉచిత కరెంటు, చిన్న పెద్ద తరహా పరిశ్రమలు కల్పించాలని, రెండు లక్షల 50 వేలు ఉద్యోగాల రూపకల్పనలు దిశగా అడుగులు వేయాలని మీది ప్రజా ప్రభుత్వం అనిపించుకోవాలని, ప్రజలకు ఇవన్నీ చేయాలని చేసేంతవరకు మా పోరాటాలు ఆగవని తెలిపారు.

# డే విత్ తుడా కార్యక్రమం, శుక్రవారం ప్రారంభించారు, బొజ్జల సుధీర్ రెడ్డి, తుడా చైర్మన్








**శ్రీకాళహస్తి పెన్ పవర్, జూలై 25 :**

శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ డే విత్ తుడా కార్యక్రమంలో. 8:30 నుంచి ఒకటిన్నర వరకు తిరగబోతున్నాము. టౌన్, రూరల్ లో తిరగబోతున్నాము. మున్సిపాలిటీ కావచ్చు, ఏర్పేడు, రేణిగుంట మండలాల్లో, సచివాలయాల సెక్రటరీలను అందరిని ఉండమన్నాము. నేను దివాకర్ తిరగబోతున్నాము. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి తో కలిసి డే విత్ తుడా కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఏపీ సీడ్స్, సువర్ణముఖి నది, శివం టు శివం రోడ్డు, దేవస్థానం రోడ్డు, మున్సిపల్ ఆఫీసు, శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ తదితర ప్రాంతాలను. బుల్లెట్ బైక్ పై పరిశీలించారు తుడా నిధులతో పట్టణాన్ని సుందరీకరణ చేస్తామని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తెలిపారు.

# కారుమూరు వెంకట నాగేశ్వరరావును సన్మానించిన వైసీపీ నేతలు

**సూళ్లూరుపేట, పెన్ పవర్, జూలై 25**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్ గా నియమితులైన శ్రీ కారుమూరు వెంకట నాగేశ్వరరావు గారు మొదటి సారిగా నెల్లూరు జిల్లా వైసీపీ కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి ఆత్మీయంగా సన్మానించిన మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ కిలివేటి సంజీవయ్య గారు. అనంతరం పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు గారితో కలిసి ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తలతో మాజీ మంత్రి, వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి గారి నివాసానికి చేరుకొని గోవర్ధన్ రెడ్డి గారి కుమార్తె కాకాణి పూజితమ్మ గారితో మాట్లాడారు అనంతరం పార్టీ జిల్లా కార్యాలయానికి చేరుకుని నెల్లూరు జిల్లా జడ్పీ చైర్పర్సన్, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తలు, పార్టీ రాష్ట్ర మరియు జిల్లా నాయకులతో కలిసి విలేకరుల సమావేశ నిర్వహించిన పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు గారితో కలిసి పాల్గొన్న




మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సీపీ సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య గారు మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య గారి వెంట పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ జిల్లా కేంద్ర



సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి గారు, పార్టీ క్రిస్టియన్ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు భావన్ అనుదీప్ గారు, వివేక్ మొదలియార్ గారు ఉన్నారు.

# పరిహారం చెల్లించలేదని నిరసన వ్యక్తం చేసిన గుండుపల్లి వాస్తవ్యుడు... మామిడి భాస్కర్



**సీతారాంపురం పెన్ పవర్ జూలై 25**

పరిహారం చెల్లించకుండానే దౌర్జన్యంగా రోడ్డు వేశారని గుండేపల్లి గ్రామానికి చెందిన బాధితుడు మామిడి భాస్కర్ వాపోయాడు ఆయన శుక్రవారం జాతీయ రహదారి నిర్మాణ పనుల వద్ద కుటుంబ సభ్యులతో కలిసి నిరసన తెలిపారు. సర్వేనెంబర్ 93-3లో తనకు 64 సెంట్లు వారసత్వ భూమి ఉండగా దానిలో 50 సెంట్లు హైవే రోడ్డు నిర్మాణానికి పోతుందన్నారు. అధికార యంత్రాంగం నిర్లక్ష్య వైఖరితో అందరితో పాటు తాను నష్టపరిహారం దక్కించుకున్నటలో వెనుకబడిపోయానన్నారు. పరిహారం అందివ్వకుండానే పోలీసు బలగాలను దింపి నేషనల్ హైవే పనులను చేపట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన వ్యక్తం చేశారు. ఈ విషయంపై తాసిల్దార్, కాంట్రాక్టర్లను వివరణ కోరగా హైవే రోడ్డుకు పోయిన భూమికి సంబంధించి నష్టపరిహారం అందరితోపాటు అతనికి కూడా చెల్లించేలా చర్యలు చేపట్టామని, ఈ లోగా అతని దాయాదులు ఆక్షేపణలు తెలిపి కోర్టును ఆశ్రయించడంతో నష్టపరిహారం చెల్లించేందుకు అంతరాయం ఏర్పడిందన్నారు. ఈ వ్యవహారం కోర్టు పరిధిలో ఉండటంతో పరిష్కారం లభించేంతవరకు తాము వేచి ఉండలేమని అందుకే ఉన్నతాధికారుల ఆదేశాలతో రోడ్డు నిర్మాణ పనులు చేయించడం జరిగిందన్నారు.

# దొంగలు బాబోయ్ దొంగలు




**గూడూరు, పెన్ పవర్, జూలై 25:**

గూడూరు పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో ఇటీవల వరుస దొంగతనాలు ప్రజల్లో తీవ్ర ఆందోళనకు కారణమవుతున్నాయి. ఇటీవల కాలంలో చోటుచేసుకుంటున్న దొంగతనాల్లో, రెండవ పట్టణంలోని జానకిరాం పేట్ ప్రాంతంలో ఆవుల దొంగతనం, గమల్లపాలెం ప్రాంతంలో 30 సవర్ల బంగారం చోరీ, దర్గా వీధిలో ఓ యువకుడి హీరో గ్లామర్ బైక్ మాయం, గురువారం రాత్రి కొత్తగా కొనుగోలు చేసిన బుల్లెట్ బైక్ చోరీ వంటి ఘటనలు సంచలనం సృష్టిస్తున్నాయి. దొరికితే బంగారం, దొరకకపోతే బండి, అదీ లేకపోతే బండిలో ఉన్న పెట్రోలును కూడా దోచేస్తుండటం గమనార్హం. ఈ దొంగతనాల పర్వం రోజురోజుకు విస్తరిస్తుండటంతో ప్రజల్లో భయం, ఆందోళన నెలకొంది. పోలీసులు నిరంతరంగా గస్తీ నిర్వహిస్తున్నా, దొంగలు మాత్రం నిర్భయంగా తమ పనులు సాగిస్తున్నట్లు ఈ వరుస సంఘటనలు వెల్లడిస్తున్నాయి. పట్టణంలో భద్రత పెంచాలని, నిఘా వ్యవస్థను మరింత కఠినంగా అమలు చేయాలని స్థానికులు పోలీసులను కోరుతున్నారు.

# సెల్ఫోన్ కొనివ్వలేదని ఇంటి నుంచి పారిపోయిన బాలుడు




**శ్రీకాళహస్తి పెన్ పవర్, జులై 25**

తల్లిదండ్రులు సెల్ ఫోన్ కొనివ్వలేదని అలిగి 15 రోజుల క్రితం ఇంటి నుంచి పారిపోయిన కిరణ్ (15)ని శ్రీకాళహస్తి టూ టౌన్ పోలీసులు పేరెంట్స్కు అప్పగించారు. డోన్కు చెందిన బాలుడు ఫోన్ కొనివ్వలేదని అలిగి ఇంటి నుంచి పారిపోయాడు. సోమవారం రోజున ఆదిలాబాద్ నుంచి తిరుపతికి వెళుతున్న కృష్ణ ఎక్స్ప్రెస్లో వెళుతున్న బాలుడిని హిమబిందు అనే ప్రయాణికురాలు గుర్తించి టూ టౌన్ పోలీసులకు సమాచారం అందించింది.

# సీతారామపురం ఎంపీడీవోగా బాధ్యతలు -ఎం. సాయి ప్రసాద్

**సీతారామపురం పెన్ పవర్ జూలై 25**



సీతారామపురం మండల ఎంపీడీవో గా ఎం. సాయి ప్రసాద్ శుక్రవారం పదవి బాధ్యతలను చేపట్టారు. ఈయన మర్రిపాడు డిప్యూటీ ఎంపీడీవో గా పని చేస్తూ పూర్తి అదనపు బాధ్యతలతో బదిలీపై ఇక్కడికి వచ్చారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చేయడమే గాక మండల పరిషత్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.

# డ్వాక్రా మహిళల జీవనోపాదులు పెరగాలి

## కొత్త తరహా జీవనోపాదులపై సిబ్బంది దృష్టిపెట్టాలి -చిత్తూరు డి.ఆర్.డి.ఏ.పిడి శ్రీదేవి.



**చిత్తూరు పెన్ పవర్ జులై 25,**

స్వయం సహాయక సంఘాల మహిళల జీవనోపాదు లు పెరిగే విధంగా క్షేత్రస్థాయిలో సిబ్బంది కృషి చేయాలని డి.ఆర్. డి.ఏ.పిడి.శ్రీదేవి తెలిపారు. శుక్రవారం చిత్తూరులోని డిఆర్డిఏ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఏపీఎంలు సీసీలల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా గ్రామాల్లో మెరుగైన కొత్త తరహా జీవనోపాదుల అవకాశాలను గుర్తించాలన్నారు. కొత్త తరహా వ్యాపారాలపై సంఘ సభ్యులు మక్కువ చూపితే వారి ఆర్థిక స్థితిగతులు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఈ దిశగా సిబ్బంది కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల సభ్యులను ఆర్థికంగా మరింత అభివృద్ధి చేయడానికి వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. ఇందులో భాగంగా ప్రత్యేక వార్షిక ప్రణాళికతో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ వెలుగు 2.0 ద్వారా ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఈ ఏడాది ప్రత్యేకంగా బ్యాంకులు నుంచి వ్యక్తిగత రుణ సౌకర్యాలు కల్పించి వస్తు తయారీ సేవా రంగాల్లో వ్యాపార సంస్థలను ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం అడుగు వేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమాలన్నీ క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు కావాలంటే సిబ్బంది అంకితభావంతో పనిచేయాల్సి ఉందన్నారు. జిల్లాలో సుమారు 45 మంది లబ్ధిదారులకు నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ ద్వారా రూ 50 వేల విలువచేసే ఎగ్ కార్డులను కూడా అందించాలని నిర్ణయించామన్నారు. అలాగే రాయితీతో వ్యవసాయానికి వినియోగించే డ్రోన్ లను కూడా అందించడం జరుగుతుందని, బాగా చదువుకుని సాంకేత పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్న మహిళ లబ్ధిదారులకు వీటిని అందించడం జరుగుతుంది. అలాంటి వారిని ఏపీఎంలు, సీసీలు గుర్తించాలన్నారు. అలాగే సంఘాల రుణాల రికవరీ శాతాన్ని పెంచాలన్నారు. ముఖ్యంగా రుణాలు దుర్వినియోగం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. సంఘాల ద్వారా తీసుకుని ప్రతి పైసా సద్వినియోగం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం లు రవికుమార్, సునీతా లక్ష్మి, జిల్లాలోని ఏపీఎం లు, సీసీలు పాల్గొన్నారు.

# పశువుల సంత ప్రదేశాన్ని చూపే బోర్డులు ఏర్పాటు చేయండి



**పలమనేరు పెన్ పవర్ జులై 25**

పలమనేరు పట్టణానికి సమీపంలోని పశువుల సంత జరిగే ప్రదేశం వద్ద బోర్డు ఏర్పాటు చేయాలని బీజేపీ నాయకులు శరవణ కుమార్ సంబంధిత వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి సంజీవ్ కుమార్ కు శుక్రవారం వినతిపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా పట్టణంలోని ఎద్దులసంత వీధిలో పశువుల సంత జరిగేదని, తరువాత దానిని గుడియాతం రోడ్డు కు మార్చారని, తరువాత పట్టణానికి 5కిలోమీటర్ల దూరంలో ని కేటిల్ ఫారం వద్దకు మార్చారని అన్నారు. ఇలా పలుచోట్లకు సంత జరిగే ప్రదేశాన్ని మార్చడంతో ఇతర పట్టణాలకు చెందిన వ్యక్తులు అయోమయానికి గురౌతున్నారని అన్నారు. కావున సంత జరిగే ప్రదేశాన్ని సూచిస్తూ పట్టణంలోని పలు కూడళ్ళలో బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఇందుకు మార్కెట్ కమిటీ కార్యదర్శి కూడా సానుకూలంగా స్పందించినట్లు బీజేపీ నాయకులు తెలిపారు. ఇందులో పట్టణ అధ్యక్షులు వంశీ, నాయకులు జగన్, నరసింహులు, శక్తి ప్రసాద్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిలోనే బిసి నాయకత్వాలు అధికం

## -డా.యం.ఉమేష్ రావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, బిసి విభాగం, తెలుగుదేశం పార్టీ

**శ్రీకాళహస్తి - పెన్ పవర్ జూలై 25**



గడచిన నాలుగు దశాబ్దాల క్రితం వరకు అస్పృశ్యతను ఎదుర్కొంటూ, అణచివేతకు గురైన బలహీన వర్గాల వారు రాజకీయంగా, సామాజికంగా మరియు ఆర్థికంగా సాధికారత సాధించుకోవడానికి సరైన వేదికగా నిలిచిన తెలుగుదేశం పార్టీ లోనే బిసి నాయకత్వాలు అధికం అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు పేర్కొన్నారు. సీనియర్ బిసి నాయకుడు, తెలుగుదేశం పార్టీ కార్మిక విభాగం వ్యవస్థాపక సభ్యుడు మరియు ఏపియస్ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి అయిన కె.రామచంద్రయ్య శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనల మేరకు తెలుగుదేశం పార్టీ, తొమ్మిదవ వార్డు అధ్యక్షుడిగా నియామకం పొందిన శుభ సందర్భాన శుక్రవారం ఆయనకు తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు అభిమాని, సీనియర్ బిసి ఉద్యమ నాయకుడు అయిన రామచంద్రయ్య గాండ్ల తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుండి సానుభూతి పరుడు ఉంటూ, బిసి వర్గాలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం వివిధ వేదికలపై తన గళాన్ని వినిపించారని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను వేద సమానంగా భావించి, 'సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్ళు' అని అన్న యన్టీఆర్ అన్న మాటలను స్ఫూర్తిగా తీసుకొని క్రమశిక్షణ కలిగిన సైనికుల్లా పని చేయడంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సమాజానికి మార్గదర్శకులు అని కొనియాడారు. నాలుగు దశాబ్దాల చరిత్ర కలిగిన తెలుగుదేశం పార్టీ ఒక రాజకీయ కర్మాగారం అని, అందునా బిసి వర్గాలతో, బిసి వర్గాల చేత, బిసిల కోసం పోరాడే వేదికగా నిలిచింది అని, సీనియర్ బిసి నాయకులు, క్రమశిక్షణతో ఉండే రామచంద్రయ్య లాంటి నాయకుల దిశానిర్దేశం భావితరాలకు చాలా అవసరం అని కొనియాడారు. త్వరలో తెలుగుదేశం పార్టీ భర్తీ చేయబోయే నామినేటెడ్ పదవులలో సీనియర్ బిసి నాయకుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక సభ్యుడు అయిన కార్మిక నాయకుడు రామచంద్రయ్య గారికి సముచిత స్థానం కల్పించాలని తెలుగుదేశం పార్టీ పెద్దలను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి, వన్నియకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, శ్రీకాళహస్తి పురపాలక సంఘం మాజీ కౌన్సిలర్ షేక్ మహబూబ్ బాషా, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకులు సయ్యద్ చాంద్ బాషా, బీమాల భాస్కర్ ముదిరాజ్, సంజాకుల మురళీకృష్ణ, మణి, కృష్ణమూర్తి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలల సమస్యలను పరిష్కరించండి



**శ్రీకాళహస్తి పెన్ పవర్, జూలై 25**

శ్రీకాళహస్తిలోని ప్రైవేటు పాఠశాలల సమ స్యలను పరిష్కరించాలని పాం "శాల కమిటి నిర్వాహకులు ఎంఇఓ బాల య్యకు వినతి పత్రం అందించారు. ఈ సం దర్భంగా ప్రైవేటు పాఠశాలల కమిటి చైర్మెన్ చెవిరెడ్డి మధుసూధన రెడ్డి సారధ్యంలో విద్యాశాఖ అధికారిని కలసి విన్నవించారు. ఈసందర్భంగా మధుసూధనరెడ్డి మీడి యాతో మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో బకాయి ఉన్న విద్యార్థులు చెల్లించక ప్రభుత్వ పాఠశాలలో చేరటానికి వెళుతున్నారని అయితే ప్రభుత్వ పాఠశాలలు ఎలాంటి సర్టిఫికేట్లు లేకుండా చేర్చుకుంటూ ప్రైవేటు పాఠశాలల మనుగడకు ముప్పుతెస్తున్నారని వాపోయారు. ఇలాంటి విద్యార్థులను చేర్చుకునే ముందు పరిశీలనలు జరపాలని సంబంధిత పాఠశాలల నుంచి పీజు క్లియరెన్స్ తో పాటు టిసిలు ఇవ్వాలని ప్రభుత్వ పాఠశాలలు ఆదేశించాలన్నారు. ఈ సమస్యలపై ఎంఇఓ బాలయ్య మాట్లాడుతూ. ఈ సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామన్నారు.

# పవన్ కళ్యాణ్ కెరీర్ లో మరో అద్భుత చిత్రం హరిహర వీరమల్లు

## పవన్ కళ్యాణ్ నటన చాలా బాగుంది.

## సర్వేపల్లి శాసనసభ్యులు.... సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.




**వెంకటాచలం, (పెన్ పవర్) జులై 25**

నెల్లూరులోని ఎస్2 థియేటర్స్ లో హరిహర వీరమల్లు సినిమా చూసిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. మనుమడు రణదేవ్ రెడ్డితో పాటు సర్వేపల్లి నియోజకవర్గ టీడీపీ నాయకులతో కలిసి సినిమాను వీక్షించిన సోమిరెడ్డి అనంతరం మీడియాతో మాట్లాడుతూ...... చాలా రోజుల తర్వాత ఒక మంచి సినిమా చూశాను. మా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం అద్భుతంగా ఉంది. పవన్ కళ్యాన్ నటన చాలా బాగుంది. నాకైతే సెకండ్ ఆఫ్ పిచ్చిపిచ్చిగా నచ్చేసింది. ఓవరాల్ గా హార్ట్ టచింగ్ ఫిల్మ్. పేదలకు అండగా నిలవడం, హిందూ ధర్మం కోసం పోరాడేవారికి అండగా నిలవడం తదితర అంశాలతో సినిమాను బాగా తీశారు. అసలు సినిమా ఎప్పుడు అయిపోయిందో కూడా తెలియలేదు. కొన్ని పాటలను పవన్



కళ్యాణే స్వయంగా పాడటం కూడా హైలెట్. గత పాతికేళ్లలో నాకు నచ్చిన సినిమాలు ఐదారు లోపే...వాటిలో హరిహర వీరమల్లు ఒకటి. మంచి సినిమా...అందరూ చూడాల్సిన సినిమా. రణదేవ్ రెడ్డి మాట్లాడుతూ....హరిహర వీరమల్లు సినిమాలో పవన్ కళ్యాణ్ అంకుల్ చాలా బ్రహ్మాండంగా నటించారు..నాకు చాలా బాగా నచ్చేసింది. పూర్ పీపుల్ కి హెల్ప్ చేసే సీన్లు చాలా బాగా బాగున్నాయి ..మంచోళ్లను కాపాడి విలన్లను చంపేశారు. ఫైటింగ్స్, హార్స్ రైడింగ్ నాకు చాలా నచ్చేశాయ్ రుణదేవ్ అన్నారు.

# కొత్తూరు వద్ద పంట పొలాల్లో కారు బోల్తా

**పెళ్లకూరు, పెన్ పవర్, జూలై 25**

తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం కొత్తూరు జాతీయ రహదారి వద్ద పంట పొలాల్లో కారు బోల్తా పడింది. అమలాపురం నుంచి తిరుమలకు కారులో నలుగురు యువకులు వెళ్తున్నారు. కొత్తూరు వద్దకి వచ్చేసరికి కుక్క కారుకి అడ్డు రావడంతో తప్పించబోయి రోడ్డు పక్కన ఉన్న పంట పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో గాయపడిన నలుగురు యువకులను 108 ద్వారా శ్రీ కాళహస్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# ఉద్యోగులకు ఇచ్చిన హామీలను మరచిన కూటమి ప్రభుత్వం

## - ఏపీ ఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 25**

గత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కనీసం ఐఆర్ కూడా ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పిఆర్సి కమిటీని నియమిస్తామని, పెండింగ్ డి ఎ బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు వాటిని కూడా అమలు చేయలేదని ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏపీ ఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు బప్పరాజు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఒంగోలు నగరంలోని జిల్లా రెవిన్యూ అసోసియేషన్ భవన ఆధునీకరణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రెవిన్యూ ఉద్యోగులు పని ఒత్తిడితో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రెవెన్యూ కార్యాలయాలు పెచ్చులూడిపోయి పరిస్థితుల్లో ఉన్నప్పటికీ ప్రభుత్వం నూతన భవనాలకు అనుమతులు ఇవ్వలేదని వెంటనే నూతన భవనాలు నిర్మించాల్సిన అవసరం ఉందని అన్నారు. కనీసం ఆఫీసుకు అవసరమయ్యే మెటీరియల్ కూడా అందించలేని స్థితిలో ప్రభుత్వం ఉందని, కొత్తగా ఉద్యోగులను రిక్రూట్మెంట్ చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉద్యోగుల సమస్యలపై ఏపీ అమరావతి జేఏసీ పక్షాన, రెవిన్యూ అసోసియేషన్ పక్షాన గత ఏడు నెలలుగా ప్రభుత్వాలకు అనేక విజ్ఞప్తులు చేశామని అయినా ప్రభుత్వంలో మాత్రం స్పందన లేదన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఉద్యోగుల హామీలను వెంటనే అమలు చేయాలని నాలుగు డి.ఏ.లు పెండింగ్లో ఉన్నప్పటికీ రెండు డీ.ఏ లు అయినా సరే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలిశెట్టి దామోదర్ రావు, ఏపీ జేఏసీ అమరావతి జనరల్ సెక్రెటరీ అలానే చేబ్రోలు కృష్ణమూర్తి, డిప్యూటీ కలెక్టర్ జనకుల శ్రీనివాసరావు, ప్రకాశం జిల్లా ఏపీ రెవెన్యూ సర్వీసెస్ ఏపీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పిన్నిక మధుసూదన్ రావు, జిల్లా సెక్రెటరీ రామచంద్రుని వాసుదేవరావు, ట్రెజరర్ ఊతకోలు శ్రీనివాసరావు, ఏపీజేఏసీ అమరావతి ఉమెన్ వింగ్ చైర్ పర్సన్ జయలక్ష్మి, కలెక్టరేట్ ప్రెసిడెంట్ సాయి శ్రీనివాస రావు, ఒంగోలు డివిజన్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, ఉపాధ్యక్షులు ఏవి రవిశంకర్, ఎన్ వెంకట భార్గవ, రాజేష్, ఆర్గనైజేషన్ సెక్రటరీ, పి ఆర్ ఎస్ శర్మ, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ ఎస్ రామనారాయణ రెడ్డి, ఈసీ మెంబర్స్ డి వెంకటేశ్వర్ రెడ్డి, వై. ప్రశాంత్ నాయుడు, కలెక్టరేట్ సెక్రటరీ బి. రాజశేఖర్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి టి రవి,ఏపీ అమరావతి ఉమెన్ వింగ్.. రెవెన్యూ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్ పై కూటమి ప్రభుత్వం కాలయాపన...

### మీడియా సమావేశంలో వైసిపి నాయకులు...




**కార్పొరేషన్ ఒంగోల్ పెన్ పవర్ జూలై 25**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫీజు రియాంబర్స్ మెంట్ పథకాన్ని నీరుగారుస్తున్నారు అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కెవి రమణారెడ్డి ఆరోపించారు. ఒంగోలులోని వైసీపీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డుకాకూడదు అనే కారణంతో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని తీసుకువచ్చారని అన్నారు,ఈ పథకం ద్వారా ఎంతో మంది విద్యార్థులు ఇంజనీర్లు,డాక్టర్లు అయ్యారని తెలిపారు,ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని అమలు చేయకుండా విద్యార్థులను, వారి తల్లితండ్రులను ఇబ్బందులు పెడుతున్నారు అని ఆరోపించారు. పెండింగ్ లో ఉన్న బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు,ఈ సమావేశంలో విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు రవీంద్ర రెడ్డి,కేవీ.ప్రసాద్,రోండా అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వి.బైలు అటవీ ప్రాంతంలో కుక్కల దాడిలో అడవిదుప్పికి గాయాలు

**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 25**

మండలంలోని వి.బైలు ప్రాంతంలో కుక్కల దాడికి ఓ అడవి దుప్పి గాయాల పాలైన విచిత్ర సంఘటన చోటు చేసుకుంది. గ్రామానికి సమీపంలోని పొలాల్లో తిరుగుతున్న దుప్పిపై స్థానికంగా సంచరిస్తున్న మూక కుక్కలు తరుముకుంటుండగా పొలాల్లో పని చేసుకుంటున్న రైతులు గమనించి కుక్కలను తరిమి అడవి దుప్పిని కాపాడారు. ఈలోపే దుప్పికి పొట్ట కింద తీవ్ర గాయాలయ్యాయి. రైతులు అడవిదుప్పిని గ్రామంలోనికి తీసుకువచ్చి ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు ఫారెస్ట్ అధికారులు పశువైద్యాధికారి షేక్ మునీర్ కు సమాచారం అందించి గాయపడిన దుప్పికి చికిత్స చేయించారు దుప్పి ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు అనంతరం గ్రామస్తుల సహకారంతో ట్రాక్టరులో అడవి దుప్పిని అడవిలోకి తీసుకొని వెళ్లి ఫారెస్ట్ అధికారులు వదిలి వేశారు ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ జగన్నాథ వెంకటేశ్వర్లు, ఎఫ్.బి.ఓ లు కేశవరావు, భారతి, మాజీ సర్పంచ్ సారె వెంకటసుబ్బయ్య, ఫారెస్ట్ సిబ్బంది మాధవ, మాల్యాద్రి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పాశిం పాలన అభివృద్ధికి చిరునామా



**గూడూరు, పెన్ పవర్, జూలై 25:**

చిట్టమూరు లో సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం 15వ రోజు సందర్భంగా ముక్కిడిపాలెం పంచాయతీ నందు ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రజలతో సంప్రదించిన శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్, ప్రభుత్వ అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలపై వివరించారు. ఈ సందర్భంగా ప్రతి కుటుంబానికి సుపరిపాలన పాంప్లెట్ ను అందజేశారు. ప్రజల నుండి మంచి స్పందన లభించిందని ఆయన తెలిపారు.

## త్రాగునీటి వృధా కాకుండా పైపులు లీకేజీ అరికట్టాలి

**పలమనేరు, పెన్ పవర్ జులై 25**

త్రాగునీటి వృధా కాకుండా పైపులు లీకేజీ అరికట్టాలని మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వము మరియు జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం పారిశుధ్యం మరియు నీటిసరఫరా రోజువారీ తనిఖీలో భాగంగా ఆయన నాగమంగళం పంప్ హౌస్ ను మరియు నీటిబోర్లలోని నీటిసామర్థ్యాన్ని,నీటి లభ్యతలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఓవర్ హెడ్ ట్యాంక్ లను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని,క్లోరిన్ టెస్ట్ ను చేసి ప్రజలకు పరిశుభ్రమైన నీటిని అందించాలని సిబ్బందికి సూచించారు. జిల్లా బీసీకార్పొరేషన్ ఆధ్వర్యములో పట్టణములోని వెలుగు భవనము నందు గత మూడు నెలలుగా నిర్వహిస్తున్న టైలరింగ్ శిక్షణా యూనిట్ ను కమీషనర్ ఆకస్మికముగా తనిఖీ చేశారు.శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడి శిక్షణా విధానాన్ని పరిశీలించారు. ప్రభుత్వము అందిస్తున్న ఈ శిక్షణ మహిళల జీవనోపాదికి ఎంతో తోడ్పడు తుందని,వారి పిల్లల భవిష్యత్తు మెరుగు పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు.ఇందులో మెప్మా బాబా మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## భైరవకోనను సందర్శించిన జిల్లా దేవాదాయ శాఖ అధికారి పానకాలరావు



**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 25**

మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన భైరవకోన భైరవేశ్వరస్వామి ఆలయం ను జిల్లా దేవాదాయ శాఖ అధికారి పానకాలరావు సందర్శించారు ఆలయ పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి పనుల ప్రగతిని, జల ప్రాంతంలోని మౌలిక సదుపాయాలను పరిశీలించారు అనంతరం దుర్గామాత అమ్మవారిని, భైరవేశ్వర స్వామి, సంగమేశ్వర స్వామి ఆలయాలలో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు అర్చకులు గోత్రనామాలతో ఆశీర్వచనలు చేసి స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు అనంతరం ఆలయ ప్రాంగణాన్ని పర్యవేక్షించి ఆలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించి అభివృద్ధి అవసరాలపై వివరాలు తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటకులకు, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని, భక్తులకు భద్రత స్వచ్ఛత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు భక్తులు, పర్యాటకులకు సౌకర్యాలను మెరుగుపరచాలని, ఆలయ అభివృద్ధికి సంబంధించిన పలు విలువైన సలహాలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో కందుకూరు డివిజన్ పరిశీలకులు సత్యనారాయణ ఆలయ కార్య నిర్వహణాధికారి వంశీకృష్ణారెడ్డి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొండబోయినపల్లి లో రీసర్వే పై ఆర్.ఓ.ఆర్ గ్రామ సభ

**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 25**

భూ సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న రీసర్వేపై ఆర్. ఓ.ఆర్ రెవిన్యూ గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని మండల తహాశీల్దార్ మహమ్మద్ హుస్సేన్, రీసర్వే డిప్యూటీ తహాశీల్దార్ గంగిరెడ్డి తెలిపారు మండలంలోని కొండబోయినపల్లి గ్రామంలో రెవిన్యూ గ్రామసభను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవిన్యూ పరిధిలో గతంలో రీసర్వే జరిగిందని, రీ సర్వే సమయంలో రైతులు సమస్యలను తెలుసుకునుటకు,రీ సర్వేలో జరిగిన పొరపాట్లను సరి చేయుటకు ఆర్.ఓ.ఆర్ గ్రామ సభను నిర్వహించామని అన్నారు. రీ సర్వేలో నష్టపోయిన రైతులెవరైనా అర్జీ ద్వారా ఫిర్యాదు చేస్తే క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను పరిష్కరించుటకు కృషి చేస్తామని తెలిపారు అనంతరం రెవిన్యూ అధికారులు రైతుల ద్వారా అర్జీలు స్వీకరించారు ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు ప్రధానంగా జాయింట్ ఎల్పీ నెంబర్లు జారీపై సమస్యలను, భూమిఆన్లైన్ కొరకు, గ్రామానికి స్మశాన వాటిక సౌకర్యం



కల్పించాలని, వివిధ భూ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు ఈ గ్రామ సభలో అధికారులు ప్రజల వినతులను శ్రద్ధగా విని పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో వీఆర్వో ఓబుల్ పతి, అడ్వకేట్ బొర్రాజు శ్రీనివాసులు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పొదిలి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఇమాంస





**పొదిలి, పెన్ పవర్, జూలై 25**

పొదిలి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ గా తెలుగుదేశం నాయకులు, మాజీ ఎంపీటీసీ డాక్టర్ సయ్యద్ ఇమాంస నియమితులయ్యారు ఈ మేరకు ఆయన శుక్రవారం నాడు పొదిలి లోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో పదవి బాధ్యతలను చేపట్టారు నూతనంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులై, పదవి బాధ్యతలను స్వీకరించిన ఇమాంస ను వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి వి రవిశంకర్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది డాక్టర్ ఇమాంస ను పూల బొకే అందజేసి తమ శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రోడ్ల శ్రీను, శ్రీదేవి లు ఇమాంసను శాలువతో సత్కరించి, తమ అభినందనలు తెలియజేశారు.

## గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన







**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ జులై 25**

జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది శుక్రవారం పలు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.కళాశాలల్లో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విద్యను, భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. డ్రగ్స్ కేసుల్లో పట్టుబడితే భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు కోల్పోయే అవకాశం ఉందని గుర్తు చేశారు. రోడ్డు భద్రత విషయాల్లో హెల్మెట్, సీటు బెల్ట్ ధరించడం, మైనర్లు వాహనాలు నడపకూడదని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని వివరించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా డయల్ 100 /112 కి కాల్ చేయడం ద్వారా పోలీసుల సహాయం పొందవచ్చని సూచించారు.

## ఉపకులపతిని అభినందించిన ఏపీ ఎల్ టి నాయకులు



**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ జులై 25**

ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం ఉపకులపతి డివిఆర్ మూర్తి అసోసియేషన్ ఆఫ్ ప్రైవేట్ లెక్చరర్స్ అండ్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు శుక్రవారం కలవడం జరిగింది. వారి పదవీ కాలం ఏడాది పూర్తయిన సందర్భంగా అసోసియేషన్ నాయకులు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ జాన్ జాయింట్ సెక్రటరీ సాయి రాజేష్ అసోసియేషన్ క్రియాశీలక సభ్యులు చిరంజీవి బ్రహ్మయ్య సీనియర్ లెక్చరర్స్ సీతారామాంజనేయులు, రామస్వామి, మహేశ్వర చారి, రాజారెడ్డి మొదలగు ఏపీ ఎల్ టి ప్రతినిధులు పాల్గొని ఆయన అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎస్బిఎన్ఆర్ఎం ఎయిడెడ్ పాఠశాలలను తనిఖీ చేసిన మండల విద్యాశాఖాధికారులు

## పాఠశాల రికార్డులు ,రిజిస్టర్లు, మధ్యాహ్న భోజనం తనిఖీ.







**కొమరోలు పెన్ పవర్ జూలై 25**

కొమరోలు పట్టణంలోని ఎస్ బి ఎన్ ఆర్ ఎం ఎయిడెడ్ పాఠశాలలను శుక్రవారం కొమరోలు మండల విద్యాశాఖ అధికారులు కావడి వెంకటేశ్వర్లు, బొర్రా వెంకటరత్నం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఆ సందర్భంగా విద్యార్థుల హాజరు ,ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లను, పాఠశాలకు సంబంధించిన రికార్డులను, మధ్యాహ్నం భోజనానికి సంబంధించిన రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న విద్యాబోధన పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన తోపాటు నైతిక విలువలు ,క్రమశిక్షణ, దేశభక్తి తదితర వాటిని కూడా బోధించాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులతో తరచుగా సమావేశాలు ఏర్పాటు చేస్తూ వారి సూచనలు సలహాలు కూడా పాటిస్తూ ఉండాలని కోరారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం ను పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వము నిర్ణయించిన మెనూ ప్రకారం సుచీ ,రుచి గల నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు .ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల హెడ్మాస్టర్ బంధువుల వెంకటసుబ్బారెడ్డి, ఆ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముక్తాపురం గ్రామపంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలు పంపిణీ

**కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ**



**కొమరోలు పెన్ పవర్ జూలై 25**

కొమరోలు మండలం ముత్తాపురం గ్రామపంచాయతీలోని బసువుపల్లె, వెన్నంపల్లి తదితర గ్రామాలలో శుక్రవారం కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలు పంపిణీ కార్యక్రమం జరిగింది .ఆ సందర్భంగా వెంకటేశ్వర్లు యాదవ్ ముక్తాపురం పంచాయతీలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అందుకు ప్రజల నుంచి సానుకూలమైన స్పందన లభించడంతో తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు .రాబోవు నాలుగు సంవత్సరాలలో కూడా కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి ,ప్రజా సంక్షేమానికి కృషి చేస్తుందని, ప్రజలకు సుపరిపాలన అందిస్తూ రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,ఐటీ శాఖ మంత్రి లోకేష్ బాబు కృషి చేస్తున్నారని భూమిని వెంకటేశ్వర్లు యాదవ్ వివరించారు. కావున ప్రజలు కూడా ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ, కూటమి ప్రభుత్వానికి తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ముక్తాపురం పంచాయతీలోని తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు పాలనలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి

**తెలుగుదేశం నాయకులు మీగడ ఈశ్వరరెడ్డి**

**పొదిలి, పెన్ పవర్, జూలై 25**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి పదంలో నడుస్తుందని మండల తెలుగుదేశం నాయకులు మీగడ ఈశ్వర రెడ్డి అన్నారు శుక్రవారం సాయంత్రం పొదిలి పట్టణంలోని బూత్ నెంబర్ 23 పరిధిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఈశ్వర రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో పేద బలహీన బడుగు వర్గాల సంక్షేమం కోసం వివిధ పథకాలు అమలు జరుగుతున్నాయి అన్నారు అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందని ఆయన చెప్పారు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి అక్కడి ఇంటింటికి తిరిగి వివరించారు అలాగే ఆయా పథకాలకు సంబంధించిన కరపత్రాలను కూడా అందజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# డ్రోన్లతో రైతులకు సమయం ఆదా

## డి ఆర్ డి ఏ పిడి నారాయణ




**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ జూలై 25**

డ్రోన్ల ద్వారా పంటలకు పురుగుమందులు చల్లడం ద్వారా రైతు ఆరోగ్యంతో పాటు సమయం ఆదవుతుందని డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం భాగ్యనగర్ లోని వెలుగు కార్యాలయం నందు నాలుగు జిల్లాల నమో డ్రోన్ లబ్ధిదారుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ ఈ పథకం కేవలం డ్వాక్రా మహిళలకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. ఈ పథకం ద్వారా పది లక్షల రూపాయలు విలువైన డ్రోన్లను అందజేయడం జరుగుతుందని అందులో కేంద్ర ప్రభుత్వం వాటా ఎనిమిది లక్షల రూపాయలు సబ్సిడీ రూపంలో అందుతుందని తెలిపారు. మిగిలిన రెండు లక్షల రూపాయలు లబ్ధిదారుడు పెట్టుకోవడం జరుగుతుందన్నారు. గతేడాది డ్రోన్లు తీసుకున్నవారు సుమారు లక్ష రూపాయలు వరకు సంపాదించడం జరిగింది అన్నారు. 2025 26 సంవత్సరానికి 21 మంది లబ్ధిదారులు ఎంపిక చేసి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు.ఈ శిక్షణా కార్యక్రమానికి కోరమండల్ ఫెర్టిలైజర్స్ టెక్నికల్ ఇన్స్ట్రక్టర్ అందు పాల్గొని వారికి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి పి ఎం ఎల్ హెచ్ డి దానం, ఏపిఎం ఫాన్స్ జే నారాయణ, లబ్ధిదారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంధ్ర ఒరిస్సా బోర్డర్ టు ఒంగోలు

## గంజాయి విక్రయిస్తు, చైన్ స్నాచర్ ముఠా అరెస్ట్

## 14.50 లక్షల విలువైన ఆభరణాలు స్వాధీనం

## ఒంగోలు డి.ఎస్.పి ఆర్ శ్రీనివాసరావు

115

**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ జులై 25**



నగరంలో గంజాయి సేవిస్తు, విక్రయిస్తూ , చైన్ స్నాచింగ్ దొంగతనాలకి పాల్పడుతున్న ముఠాను అరెస్టు చేసినట్లు ఒంగోలు డి.ఎస్.పి ఆర్ శ్రీనివాసరావు తెలిపారు . వారి వద్ద నుండి 30 వేల రూపాయల విలువైన కేజిన్నర గంజాయి, 14 లక్షల 50 వేల రూపాయల విలువైన 145 గ్రాముల బరువు గల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు డి.ఎస్.పి కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు.

**ముద్దాయిలు వీరే....**

గుంజి నరసింహారావు సోమరాజుపల్లి గ్రామం, సింగరాయకొండ మండలం, బొంతల గోపాలకృష్ణ, విరాట్ నగర్, ఒంగోలు.ఎనుగంటి కార్తిక్ ,రాజీవ్ నగర్, పాలకేంద్రం, పెర్నమిట్ట గ్రామం, సంతనూతలపాడు మండలం. షేక్ అల్తాఫ్ ఇస్లాం పేట, ఒంగోలు మోట నవీన్,జయప్రకాశ్ కాలని, ఒంగోలు. ఆవులమంద అంకబాబు ఎండ్లూరు గ్రామం, సంతనూతలపాడు మండలం. ఎకా%ళి%బరం నరేంద్ర,మహేంద్ర నగర్ 1 వ లైన్, ఒంగోలు.తన్నీరు అఖిల్ వెంకటేశ్వరనగర్, ఒంగోలు. కుందురు ప్రవీణ్ సుజాత నగర్ 2 వ లైన్, ఒంగోలు,షేక్ కృపా రావు, వడ్డి పాలెం, ఒంగోలు, ముద్దాయిలు నేరం చేసిన విధానము.... ఈ కేసులో ఎ 1 ముద్దాయి అయిన గుంజి నరసింహారావు గంజాయి కి అలవాటు పడి ఒరిస్సాకి చెందిన గంజాయి విక్రయదారులు మిలన్ దాస్, శంకర్ పటేకర్, హడి అనువారితో పరిచయం చేసుకొన్నా డు. ముద్దాయి కొద్ది మొత్తంలో గంజాయి తీసుకుని వచ్చి చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి ఒంగోలులో అమ్ముకుంటే ఎక్కువ డబ్బులు వస్తాయి అనే ఆశతో ఆంధ్ర ఒరిస్సా సరిహద్దులకు వెళ్లి అక్కడ మిలన్ దాస్, శంకర్ పటేకర్, హడి వద్ద నుంచి గంజాయిని ఒక్కొ కేజీ 2000 రూపాయలు చొప్పున కొనుగోలు చేశాడు. గంజాయి తీసుకొని వచ్చేటప్పుడు కొద్ది దూరం రైలులో, కొద్ది దూరం బస్సులో ప్రయాణిస్తూ ఒంగోలు చేరుకునేవాడు. కొనుగోలు చేసిన గంజాయిని ఇంటిలో చిన్నచిన్న పొట్లాలుగా చేసి, నగరంలోని కాలేజీ ల దగ్గర ఎవరైనా విద్యార్థులు అడిగితే వారికి ఒక్కొక్క ప్యాకెట్ 300 రూపాయల నుండి నుంచి 500 రూపాయ ల మధ్యలో అమ్ముకొని, వచ్చిన డబ్బులతో నా యొక్క జల్సా లు ఖర్చులకి వాడుకునేవాడు. ఈ క్రమంలోనే నరశింహారావుకి గోపాల కృష్ణ, అల్తాఫ్ లు పరిచయం అయ్యారు. వారు కూడా కూడా గంజాయి తాగుతారు మరియు అమ్ముతారు. నరసింహ తెచ్చిన గంజాయిలో గోపాల కృష్ణ,అల్తాఫ్ కి కూడ కొంత ఇవ్వగా వారు గంజాయిని చిన్న చిన్న ప్యాకేట్లుగా చేసి అమ్మేవారు. అల్తాఫ్ కార్ మెకానిక్ షాప్ దగ్గర కి వెళ్ళినప్పుడు అక్కడ వీరు ముగ్గురం మరియు అల్తాఫ్ స్నేహితులు అయిన ఎనుగంటి కార్తిక్, మోట నవీన్, ఆవులమంద అంకబాబు, ఎకంబరం నరేంద్ర, కుందురు ప్రవీణ్, తన్నీరు అఖిల్,షేక్ కృపా రావులము గంజాయు తాగుతుంటారు . వీరికి కూడా గంజాయి ప్యాకెట్లు ఇవ్వగా వారు వాటిని అమ్మేవారు. వచ్చిన లాభాన్ని అంతా పంచుకునే వాళ్ళు. సుమారు ఒక నరశింహని మిగతా ముద్దాయిలు గంజాయి కావాలని అడుగగా నరశింహ వైజాగ్ వెళ్లి అక్కడ నుంచి ఆంధ్ర ఒరిస్సా బార్డర్ కి వెళ్లి, అక్కడ మిలన్ దాస్, శంకర్ పవేకర్, హడి ల వద్ద 1 ౨ కేజీ ల గంజాయి కొనుగోలు చేసి,దానిని కొద్ది ఒంగోలులోని నరశింహ ఇంటికి తీసుకువచ్చి తన ఇంట్లో దాచి పెట్టాడు. శుక్రవారం నరశింహ మిగతా ముద్దాయిలతో కలసి గంజాయి పంచుకోవటానికి రాగ ఒంగోలు మండలంలో ముక్తి నూతలపాడు గ్రామ శివారున, ధరణి వెంచేర్ తీసుకొని రాగా సమాచారం తెలుసుకున్న పోలీసులు వారిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 1 ౨ కేజీ ల గంజాయి ని మరియ షేక్ క్రుపారావు అనే ముద్దాయి ఆడవారి మేడల్లో చైన్ దొంగతనాలు చేసే ముద్దాయిగా గుర్తించి అతని వద్ద నుండి 145 గ్రాముల బంగారు వస్తువులని స్వాదినపర్చుకున్నారు. ఈ కేసులో నరశింహ కి గంజాయి సరఫరా చేసిన ఓడిశాకు చెందిన ఐదుగురు పరారిలో ఉన్నట్లు వారిని త్వరలో పట్టుకొంటామని తెలిపారు.

**అభినందన...**

ఈ కేసులో అత్యంత ప్రతిభ కనపరిచిన ఒంగోలు డి.ఎస్.పి ఆర్. శ్రీనివాసరావు, ఒంగోలు తాలుకా సి ఐ , టి విజయ కృష్ణ, ఒంగోలు టు టౌన్ సీఐ యం.శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా ఎస్సై ఫిరోజ్, సీసీస్ సిబ్బంది బాలాంజనేయులు, కానిస్టేబుల్స్ అంజిబాబు, రఘు, రవికుమార్ మరియు వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## బదిలీ అయిన ఇద్దరు సీఆర్ఎంటీ లకు ఘన సత్కారం



**గుడ్లూరు, పెన్ పవర్, జులై 25**

గుడ్లూరు మండలం నందు మొత్తం స్కూల్స్ ను నాలుగు క్లస్టర్స్ గా విభజన చేయడం జరిగిందని, ఈ నాలుగు క్లస్టర్స్ కు నలుగురు సీఆర్ఎంటీ లు ఉన్నారు.ఈ మధ్యన జరిగిన సీఆర్ఎంటీ ( క్లస్టర్ రిసోర్స్ మొబైల్ టీచర్స్ ) యొక్క ట్రాన్స్ఫర్ నందు ఇద్దరు సీఆర్ఎంటీలు ట్రాన్స్ఫర్ అయ్యారు. వీరిలో బసిరెడ్డి పాలెం కాంప్లెక్స్ సీఆర్ఎంటీ పీ.పురుషోత్తం పెద్దపవని కాంప్లెక్స్ కి, తెట్టు కాంప్లెక్స్ సీఆర్ఎంటీ యు.కోటేశ్వరరావు కావలి కాంప్లెక్స్ కి బదిలీ అయ్యారు. బదిలీ అయిన సీఆర్ఎంటీ లకు స్థానిక ఎం.ఆర్.సీ గుడ్లూరు నందు వారి సేవలను గుర్తు చేసుకొంటూ, ఎంఈఓ లు శ్రీనివాసరావు, గోవర్ధన్ లు మరియు ఎం.ఆర్.సీ సిబ్బంది ఘనంగా సత్కరించారు.

## చింతపూడిలో పీ -4 బంగారు కుటుంబం లబ్ధిదారుల ఎంపిక



**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 25**

మండలంలోని చింతపూడి గ్రామపంచాయతీ పీ -4 బంగారు కుటుంబం లబ్ధిదారుల ఎంపిక గ్రామసభను గురువారం పంచాయతీ కార్యదర్శి పాండురంగారావు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పేదరికంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలను గుర్తించి వారికి మార్గదర్శకులుగా దత్తత తీసుకొని ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు లబ్ది, మరియు ఇతర సహాయ సహకారాలు అందించాలని కోరారు ఈ సందర్భంగా గ్రామములోని పేదరిక కుటుంబాలను గుర్తించి మార్గదర్శకులను ఎంపిక చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముప్పాళ్ళ సరోజమ్మ వసంత కుమార్, టిడిపి నాయకులు పసుపులేటి గురు కృష్ణ, వీరాంజనేయులు, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే తత్వం అలవర్చు కోవాలి

**- డాక్టర్ కొల్లా నాగేశ్వరరావు**





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 25**

విద్యార్థి దశ నుంచే ప్రశ్నించే తత్వం అలవర్చుకుంటే ఉత్తమ భవిష్యత్తుతో పాటు, నాయకత్వ లక్షణాలు అలవరుస్తాయని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు డాక్టర్ కొల్లా నాగేశ్వరరావు అన్నారు. ప్రకాశం జిల్లా సంతనూతలపాడు మండలం పేర్నమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రకాశం జిల్లా జన విజ్ఞాన వేదిక శాఖ ఆధ్వర్యంలో శుక్ర వారం డాక్టర్ కొల్లా నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు చిగురుపాటి చిన్నాజి , ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేటీసీ పాపారాయుడు విద్యా కమిటీ కన్వీనర్ శ్రీనివాసరావు ల ఆధ్వర్యంలో 8,9,10 వ తరగతి విద్యార్థులకు తమ గోల్ సెట్టింగ్ ఎలా చేసుకోవాలి, భవిష్యత్తులో మంచి మార్పుతో స్మార్ట్ గా ఎలా చదవాలి అనే అంశాల మీద చర్చాగోష్ఠి నిర్వహించారు. కూల్ డ్రింక్స్ తాగటం వల్ల కలిగేటటువంటి అనర్థాలు గురించి, వివిధ మార్కెట్లో దొరికేటటువంటి తినుబండారాలు వాటి దుష్పరిణామాలు గురించి అవి వాడకుండా ఇంట్లో చక్కగా తల్లిదండ్రులతో తయారు చేసేటటువంటి ఆహార పదార్థాలు తింటే వారి ఆరోగ్యం చక్కగా ఉంటుందని విద్యార్థులకు వివరించారు. ప్రయోగపూర్వకంగా ఉల్లిగడ్డ, జామకాయ , ఆపిల్, క్యారెట్ ఇవి నీటిలో మునిగితే ఏమవుతుంది చూపించి నిరూపించి వివరించారు. ఈ కార్యక్రమంలో 8, 9 ,10 తరగతి విద్యార్థులు సుమారుగా 150 మంది పాల్గొని కార్యక్రమం మొత్తం ఆశాంతం ఆలకించి వారు భవిష్యత్తులో ఉపయోగించుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పార్వతి శాంతి, జన విజ్ఞాన వేదిక నాయకులు జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.